




RNI: APTEL/2010/36742

# న్యూస్ వార్
వార్తా పత్రిక



విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువతీ యువకులకు జర్నలిస్ట్‌గా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తా సేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979



నల్లగొండ | epaper.news war.com | మంగళవారం 18 ఆగస్టు 2026 | సంపుటి :16 సంచిక :129 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00




### అశోక్ ధామ్ తొక్కిసలాట

## ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..

లఖిసరాయ్‌లోని అశోక్ ధామ్ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాదం గురించి తెలుసుకుని మోదీ దిగ్భ్రాంతికి గురయ్యారు. తొక్కిసలాటలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు చేశారు.'బిహార్‌లోని లఖిసరాయ్‌లో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది.

2



### తప్పు ఎన్‌టీఏది.. శిక్ష

## విద్యార్థులకా?: రాహుల్ గాంధీ

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (టీూ) తీరుపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. యూజీసీ-నెట్ పరీక్షలో సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ పరీక్షలను రద్దు చేసి సెప్టెంబర్‌లో మళ్లీ నిర్వహించాలని ఎన్‌టీఏ నిర్ణయించడంపై రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ఎన్‌టీఏ తప్పులకు వేలాది మంది విద్యార్థులు మూల్యం చెల్లించాల్సి వస్తోందని విమర్శించారు.

2



### దేశవ్యాప్తంగా ఎంపీలు,

## ఎమ్మెల్యేలపై 4,192 క్రిమినల్ కేసుల పెండింగ్

దేశవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలపై 4,192 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు అమికస్ క్యూరీ సుప్రీంకోర్టుకు వెల్లడించారు. పదేళ్లకు పైగా 519 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 5 నుంచి10 ఏళ్ల మధ్య 754 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్న క్రిమినల్ కేసుల సత్వర విచారణపై అమికస్ క్యూరీ తాజాగా సుప్రీంకోర్టుకు 22వ నివేదికను సమర్పించారు. అమికస్ క్యూరీ సమర్పించిన నివేదికలోని వివరాల మేరకు..సిట్టింగ్ ఎంపీలపై 335 కేసులు పెండింగ్‌లో ఉండగా.. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై 1,222 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.




2లో

### 22-ఎ పేరుతో సామాన్యులను

# ఇబ్బంది పెడితే సహించబోం

ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్..

వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించాలి..

ప్రజల హక్కుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే తీవ్రంగా పరిగణిస్తాం

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**సామాన్యులను 22-ఎ పేరుతో ఇబ్బంది పెడితే సహించేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, ఆయా సమస్యల్లో జాప్యం చేస్తే ఇకపై సహించబోమని వార్నింగ్ ఇచ్చారు. 22-ఎ భూములపై సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈరోజు (సోమవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అధికారులతో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు.**




### విద్యార్థులు, పరిశ్రమలను కలిపే

## జాబ్ పోర్టల్.. దేశంలోనే తొలిసారి



2

దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈరోజు( సోమవారం) జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు.



2

### రాహుల్ గాంధీకి

## ఊరట.. ఆస్తుల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..

**కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది.**

### అస్సాం ప్రభుత్వం సంచలన

## నిర్ణయం.. రెండో పెళ్లి చేసుకుంటే 20% జీతం కట్..



2

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వ ఉద్యోగులకు వార్నింగ్ ఇచ్చారు. మొదటి భార్యకు చట్టపరంగా విడాకులు ఇవ్వకుండా రెండో పెళ్లి చేసుకుంటే చర్యలు తప్పవన్నారు. రెండో పెళ్లి చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగి జీతం నుంచి 20 శాతం డబ్బులు కట్ చేసి మొదటి భార్య బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తామన్నారు. ఉద్యోగి మొదటి భార్య ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.ఆగస్టు 15వ తేదీన గువహటి ఖానాపారా మైదానంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వం 3 నెలల్లోపు కళ్యాణలక్ష్మి చెక్కులు ఇచ్చింది: వాకిటి శ్రీహరి

హైదరాబాద్:

గత ప్రభుత్వం కల్యాణలక్ష్మి చెక్కులను వివాహమైన రెండేళ్లకు ఇచ్చేదని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. గత ప్రభుత్వం తెచ్చిన పథకాన్ని సదుద్దేశంతో కొనసాగించామని అన్నారు. ఈ సందర్భంగా సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 3 నెలల్లోపు కళ్యాణలక్ష్మి చెక్కులు ఇచ్చిందని, రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచి కొనసాగించామని శ్రీహరి తెలియజేశారు. కోర్టు స్టే వల్ల చిన్నకల్యాణలక్ష్మిపథకానికి అవాంతరం వస్తే ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని విమర్శించారు. కోర్టు వివరణ అడిగినంత మాత్రాన.. పథకాలు నిలిచిపోవని వాకిటి శ్రీహరి సూచించారు.






Bharatiya Janata Party
Central Office
6A, Deen Dayal Upadhyay Marg, New Delhi-110002
Dated: 17.08.2026
Press Release
These appointments will come into effect forthwith.
National Vice Presidents

2

## జాతీయ స్థాయిలో బీజేపీ కొత్త టీం.. పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా 13 మంది.. స్మృతి ఇరానీకి కీలక పదవి

# అశోక్ ధామ్ తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి..

బిహార్: న్యూస్‌వార్ ప్రతినిధి

లఖిసరాయ్‌లోని అశోక్ ధామ్ ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాదం గురించి తెలుసుకుని మోదీ దిగ్భ్రాంతికి గురయ్యారు. తొక్కిసలాటలో ఏడుగురు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ప్రధాని పోస్టు చేశారు. 'బిహార్‌లోని లఖిసరాయ్‌లో జరిగిన తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నాను. బాధితులకు స్థానిక యంత్రాంగం సహాయం అందిస్తోంది' అని ప్రధాని మోదీ అన్నారు. మరోవైపు, బాధితులకు బిహార్ ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. ఈ ప్రమాదం గురించిన వివరాలను లఖిసరాయ్ జిల్లా మేజిస్ట్రేట్ శైలేంద్ర కుమార్ వెల్లడించారు. శ్రావణ మాసం సందర్భంగా జలాభిషేకం చేసేందుకు నేడు వేలాది మంది భక్తులు అశోక్ ధామ్ ఆలయానికి చేరుకున్నట్లు తెలిపారు. దర్శనం కోసం మహిళలు, పురుషులు రెండు క్యూ లైన్లలో నిలబడి ఉండగా.. పురుషుల క్యూ లైన్‌కు సమీపంలో విద్యుత్ స్తంభం అకస్మాత్తుగా కూలిపోయిందన్నారు. స్తంభానికి ఉన్నది కేబుల్ వైర్ అయినప్పటికీ.. విద్యుత్ వైర్ అనే పుకారు క్షణాల్లో వ్యాపించిందని పేర్కొన్నారు. దీంతో తొక్కిసలాట జరిగిందని తెలిపారు. సుమారు రెండు నిమిషాల వ్యవధిలో ఏడుగురు మృతి చెందగా.. దాదాపు 12 మందికి పైగా గాయపడినట్లు జిల్లా మేజిస్ట్రేట్ పేర్కొన్నారు. బాధితులను వెంటనే చికిత్స నిమిత్తం సదర్ ఆస్పత్రికి తరలించినట్లు వెల్లడించారు. మృతులు, గాయపడిన వారి వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు.

# తప్పు ఎన్‌టీఏది.. శిక్ష విద్యార్థులకా?: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (టీూా) తీరుపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. యూజీసీ-నెట్ పరీక్షలో సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ పరీక్షలను రద్దు చేసి సెప్టెంబర్‌లో మళ్లీ నిర్వహించాలని ఎన్‌టీఏ నిర్ణయించడంపై రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. ఎన్‌టీఏ తప్పులకు వేలాది మంది విద్యార్థులు మూల్యం చెల్లించాల్సి వస్తోందని విమర్శించారు. ఎక్స్ వేదికగా స్పందించిన రాహుల్ గాంధీ.. 'మోదీజీ.. మీ ఎన్‌టీఏ ఏం చేసిందో చూడండి. జూన్ 22 నుంచి 30 వరకు సోషియాలజీ, ఇంగ్లిష్, కామర్స్ యూజీసీ-నెట్ పరీక్షలు జరిగాయి. దాదాపు రెండు నెలల తర్వాత ప్రశ్నపత్రాల్లో లోపాలు, గత ప్రశ్నల పునరావృతం కారణంగా ఈ మూడు పరీక్షలను ఎన్‌టీఏ రద్దు చేసింది. ఎన్‌టీఏ నిర్ణయం వల్ల ఏళ్ల తరబడి పరీక్షకు సిద్ధమైన వేలాది మంది అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవడం, ఫీజులు చెల్లించడం, దూర ప్రాంతాల్లోని పరీక్ష కేంద్రాలకు ప్రయాణించాల్సి వస్తోంది. తప్పు చేసింది ఎన్‌టీఏ.. కానీ, శిక్ష అనుభవించేది మాత్రం విద్యార్థులా?' అని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఎక్స్‌ట్రాక్షన్ మెషీన్..

పరీక్షా వ్యవస్థ విద్యార్థులను దోపిడీ చేసే వ్యవస్థగా మారిందని రాహుల్ ఆరోపించారు. దేశంలో సరైన పరీక్షా వ్యవస్థ లేదంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను కోటా, డెహ్రాడూన్, ప్రయాగ్‌రాజ్‌లలో ఇదే విషయాన్ని ప్రస్తావించానన్నారు. 'ఇది విద్యా వ్యవస్థ కాదు.. డబ్బు, కాలం, మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసాన్ని తీసుకుని చివరికి ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వని వ్యవస్థగా మారింది' అని రాహుల్ విమర్శలు గుప్పించారు.

# దేశవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలపై 4,192 క్రిమినల్ కేసుల పెండింగ్

న్యూఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

దేశవ్యాప్తంగా ఎంపీలు, ఎమ్మెల్యేలపై 4,192 క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నట్లు అమికస్ క్యూరీ సుప్రీంకోర్టుకు వెల్లడించారు. పదేళ్లకు పైగా 519 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 5 నుంచి10 ఏళ్ల మధ్య 754 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వెల్లడించారు. ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్న క్రిమినల్ కేసుల సత్వర విచారణపై అమికస్ క్యూరీ తాజాగా సుప్రీంకోర్టుకు 22వ నివేదికను సమర్పించారు. అమికస్ క్యూరీ సమర్పించిన నివేదికలోని వివరాల మేరకు..సిట్టింగ్ ఎంపీలపై 335 కేసులు పెండింగ్‌లో ఉండగా.. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై 1,222 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మాజీ ఎంపీలపై 269 కేసులు.. మాజీ ఎమ్మెల్యేలపై 1,339 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. మరో 700 కేసుల దర్యాప్తు ఇంకా పూర్తికాలేదు. 360 కేసులు మూడేళ్లకు పైగా దర్యాప్తులో ఉన్నాయి. ఇక, లోక్‌సభలోని 543 మంది సభ్యుల్లో 251 మందిపై క్రిమినల్ కేసులు ఉన్నాయని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) సంస్థ నివేదిక వెల్లడించింది. లోక్‌సభలోని 170 మంది సభ్యులపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని ఆ నివేదిక తెలిపింది.

# రాహుల్ గాంధీకి ఊరట.. ఆస్తుల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు..

ఇంటర్నెట్ డెస్క్:

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణల కేసులో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టులో కొనసాగుతున్న విచారణను తదుపరి ఆదేశాలు వచ్చే వరకు నిలిపివేయాలని ఆదేశించింది. అలాగే ఈ కేసులో సీబీఐ, ఈడీ ఎలాంటి నివేదికను ప్రస్తుతం అలహాబాద్ హైకోర్టుకు సమర్పించకూడదని స్పష్టం చేసింది. రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జాయ్‌మాల్య బాగ్చి, వి. మోహనాలతో కూడిన ధర్మాసనం విచారించింది. అలహాబాద్ హైకోర్టు ఇప్పటికే ఈ కేసులో తదుపరి విచారణను ఆగస్టు 20న చేపట్టనుంది. అయితే హైకోర్టు విచారణను తదుపరి ఆదేశాల వరకు వాయిదా వేయాలని తాజాగా సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తమ దర్యాప్తు లేదా పరిశీలనకు సంబంధించిన ఎలాంటి నివేదికను హైకోర్టుకు సమర్పించకుండదని పేర్కొంది. రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని కర్ణాటకకు చెందిన బీజేపీ కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ వ్యవహారం అలహాబాద్ హైకోర్టుకు వెళ్లింది రాహుల్ గాంధీ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలను పరిశీలించాలని సీబీఐ, ఈడీకి హైకోర్టు గతంలో సూచించింది. ఈ ఆదేశాలను రాహుల్ గాంధీ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అంతేకాకుండా ఈ కేసు విచారణను అలహాబాద్ హైకోర్టు నుంచి ఢిల్లీ హైకోర్టుకు బదిలీ చేయాలని ప్రత్యేక పిటిషన్ కూడా దాఖలు చేశారు.

# 22-ఎ పేరుతో సామాన్యులను ఇబ్బంది పెడితే సహించబోం

## ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్..

## వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించాలి..

## ప్రజల హక్కుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే తీవ్రంగా పరిగణిస్తాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించాలి..

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

సామాన్యులను 22-ఎ పేరుతో ఇబ్బంది పెడితే సహించేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, ఆయా సమస్యల్లో జాప్యం చేస్తే ఇకపై సహించబోమని వార్నింగ్ ఇచ్చారు. 22-ఎ భూములపై సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈరోజు (సోమవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి, మేడ్చల్ - మల్కాజిగిరి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అధికారులతో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు.

### ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్..

సబ్‌రిజిస్ట్రార్‌ల వారీగా ఆయా దరఖాస్తుల గురించి అధికారులతో మంత్రి మాట్లాడారు. ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి..?, ఎప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్నాయి? అని అధికారులను ప్రశ్నించారు. పెండింగ్ దరఖాస్తులను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో స్పష్టత ఇవ్వాలని ఆదేశించారు. 22-ఎలో భూమి ఉందనే కారణంతో ఆ దరఖాస్తును తిరస్కరించొద్దని హుకుం జారీ చేశారు. భూమి నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చిందో ఆయా రికార్డులు, వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములు, ఆస్తులను కాపాడాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల రక్షణ, ప్రజల హక్కుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే తీవ్రంగా పరిగణిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్.. దేశంలోనే తొలిసారి: మంత్రి వివేక్

మెదక్, న్యూస్‌వార్ ప్రతినిధి

: దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. ఈరోజు(సోమవారం) జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. స్థానిక పరిశ్రమలకు కూడా ఉద్యోగులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని.. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# జాతీయ స్థాయిలో బీజేపీ కొత్త టీం.. పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా 13 మంది.. స్మృతి ఇరానీకి కీలక పదవి

ఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

బీజేపీ అధిష్టానం కొత్త కార్యవర్గాన్ని ప్రకటించింది. పార్టీ జాతీయ ఉపాధ్యక్షులుగా 13 మంది సీనియర్ నాయకులను నియమించింది. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే సింధియా, బీజేపీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్ మాధవ్‌లతో పాటు మరికొందరు సీనియర్ నాయకులను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించింది. మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులవడం గమనార్హం. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ ఈ నియామకాలను ప్రకటించారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. జాతీయ ఉపాధ్యక్షులుగా నియమితులైన 13 మంది నాయకులలో రాజే, మాధవ్‌లతో పాటు ఈ జాబితాలో ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి తిరత్ సింగ్ రావత్, బైజయంత్ జే పాండా, డి పురందేశ్వరి, రేఖా వర్మ, వర్షబెన్ నరేంద్రభాయ్ దోషి, భారతీ ప్రవీణ్ పవార్, మన్‌ప్రీత్ సింగ్ బాదల్, లాల్ సింగ్ ఆర్య, ఎం నాగరాజా, తారిఖ్ మన్సూర్, మధుచంద్ర కర్ ఉన్నారు. బీజేపీ ఎనిమిది మంది జాతీయ ప్రధాన కార్యదర్శులను నియమించింది. ఈ జాబితాలో స్మృతి ఇరానీతో సహా వినోద్ తావ్డే, సునీల్ బన్సల్, బిప్లబ్ కుమార్ దేబ్, సతీష్ పూనియా, గజేంద్ర పటేల్, హరీష్ ద్వివేది, సంజయ్ భాటియా ఉన్నారు. బీజేపీ సంస్థాగత కార్యదర్శి బీఎల్ సంతోష్ జాతీయ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత)గా కొనసాగనుండటం గమనార్హం. శివప్రకాష్, సౌదాన్ సింగ్‌లు జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శులు (సంస్థాగత)గా నియమితులయ్యారు. పీయూష్ గోయల్ జాతీయ కోశాధికారిగా నియమితులయ్యారు. రాజేష్ మంగళ్ జాతీయ సంయుక్త కోశాధికారిగా నియమితులయ్యారు. పార్టీ తన సంస్థాగత, ప్రచార విభాగాలలో కూడా నియామకాలను ప్రకటించింది. సంబిత్ పాత్రా ఈశాన్య ప్రాంత కోఆర్డినేటర్‌గా నియమితులవ్వగా, తరుణ్ చుగ్ కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. జాతీయ స్థాయిలో నియమించిన ఈ టీంలో తెలంగాణ నుంచి ఒక్క బీజేపీ సీనియర్ నేత పేరు కూడా లేకపోవడంపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

# అస్సాం ప్రభుత్వం సంచలన నిర్ణయం.. రెండో పెళ్లి చేసుకుంటే 20% జీతం కట్..

ఇంటర్‌నెట్ డెస్క్:

అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వ ఉద్యోగులకు వార్నింగ్ ఇచ్చారు. మొదటి భార్యకు చట్టపరంగా విడాకులు ఇవ్వకుండా రెండో పెళ్లి చేసుకుంటే చర్యలు తప్పవన్నారు. రెండో పెళ్లి చేసుకున్న ప్రభుత్వ ఉద్యోగి జీతం నుంచి 20 శాతం డబ్బులు కట్ చేసి మొదటి భార్య బ్యాంక్ అకౌంట్‌లో జమ చేస్తామన్నారు. ఉద్యోగి మొదటి భార్య ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆగస్టు 15వ తేదీన గువహటి ఖానాపారా మైదానంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి తన అధికారిక ప్రసంగంలో ఈ సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. ముఖ్యమంత్రి హిమంత మాట్లాడుతూ.. ఈ మధ్య కాలంలో ప్రభుత్వ ఉద్యోగులు మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండా అనధికారికంగా రెండో పెళ్లి చేసుకుంటున్న లేదా వేరే మహిళతో సహజీవనం చేస్తున్న సంఘటనలు బాగా పెరిగిపోయాయని వెల్లడించారు. విడాకుల కేసు కోర్టులో నడుస్తున్నప్పటికీ తప్పు చేసిన ఉద్యోగి జీతం నుంచి 20 శాతం డబ్బులు కట్ అయి మొదటి భార్య అకౌంట్‌లో పడతాయని తెలిపారు. లీగల్ ప్రొసీడింగ్స్ ముగిసే వరకు మొదటి భార్యకు ఆర్థికంగా మద్దతు ఇచ్చేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. చట్టాలను ఉల్లంఘించినా.. సర్వీస్ రూల్స్‌ను అతిక్రమించినా ఉద్యోగిపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



# విమానం టేకాఫ్ అవుతుండగా దూసుకొచ్చిన కారు.. తర్వాత ఏం జరిగిందంటే!

ఇంటర్నెట్ డెస్క్:

విమానం టేకాఫ్ అవుతుండగా.. ఓ కారు అకస్మాత్తుగా దూసుకొచ్చింది. విమానం టేకాఫ్ కోసం ముందుకు కదులుతోంది.. రన్‌వే మార్గం కూడా ఖాళీగానే కనిపిస్తోంది. ఇంతలో ఓ తెల్లటి కారు వేగంగా విమానం వైపు దూసుకొచ్చింది. కారు ఆగుతుందని భావించినా.. వేగంగా వచ్చి క్షణాల్లోనే విమానం ముందు భాగాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో నెటిజన్లు షాక్‌కు గురవుతున్నారు. కారు ఢీకొనడంతో



విమానం ముందు భాగం స్వల్పంగా దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఘటన జరిగిన వెంటనే విమానాశ్రయ సిబ్బంది, భద్రతా సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని సమాచారం. కారు నడిపిన మహిళా ఉద్యోగి వయసు 54 ఏళ్లు ఉంటుందని తెలుస్తోంది. ప్రమాదంపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ముందు జాగ్రత్తగా విమానాల రాకపోకలను కొంతసేపు నిలిపివేశారు.

న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

# ఇక 'స్మార్ట్' కావలసింది పౌరసరఫరాల శాఖే!

**పేదవాడి చేతిలోకి వస్తున్న కొత్త స్మార్ట్ ఫుడ్ సెక్యూరిటీ కార్డు కేవలం ప్లాస్టిక్ ముక్క కాదు.. అది ఆహార హక్కుకు, ఆత్మగౌరవానికి గుర్తు. ఆగస్టు 15 నుంచి కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ ప్రారంభమైంది. క్యూఆర్ కోడ్, వాటర్‌ప్రూఫ్ పివిసి, భద్రతా లక్షణాలతో కార్డును ఆధునికీకరించడం స్వాగతించాల్సిందే. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగా పేదవాడు ఎవరి ముందు చేయి చాచకుండా ఆకలి తీర్చుకునే హక్కుకు ఈ కార్డు ప్రతీక కావాలి. ముఖ్యమంత్రి మరో విషయాన్ని చెప్పారు. గతంలో దొడ్డు బియ్యాన్ని కొందరు లబ్ధిదారులు వినియోగించకుండా ఇతర అవసరాలకు మళ్లించేవారని, ఇప్పుడు 48 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. నాణ్యమైన బియ్యం పేదల ఇంటి అవసరానికి చేరడం నిజంగా మార్పే అయితే స్వాగతించాలి. కానీ ఆ మార్పు ప్రతి అర్హత కుటుంబం గడప వరకు చేరుతోందా? అన్నదే అసలు పరీక్ష. కార్డుపై సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటోలు ఉండి ప్రధాని మోడీ ఫొటో లేకపోవడంపై బిజెపి ప్రశ్నిస్తోంది. రాష్ట్రం అదనంగా సన్నబియ్యం ఇస్తోందని చెబుతున్నప్పుడు ప్రజలకు కావాల్సింది బొమ్మల గొడవ కాదు.. కేంద్రం ఎంత? రాష్ట్రం ఎంత? అన్న స్పష్టమైన లెక్క. భాగస్వామ్యాన్ని ప్రతిబింబించేలా కార్డుపై పునరాలోచిస్తే వివాదానికి తెరపడుతుంది. డీలర్ కమిషన్ విషయంలోనూ ప్రభుత్వం తాజా లెక్కలు బయటపెట్టాలి. 2023లో టన్నుకు రూ. 1,400 కమిషన్ నిర్ణయించినప్పుడు కేంద్రం రూ. 450, రాష్ట్రం రూ. 950 భరించే విధానం ఉంది. ఇప్పుడు 2026. ప్రస్తుతం డీలర్‌కు ఎంత? కేంద్రం వాటా ఎంత? రాష్ట్రం వాటా ఎంత? బకాయిలెంత? అన్నది పౌరసరఫరాల శాఖ స్పష్టం చేయాలి. ఇతర రాష్ట్రాల్లో డీలర్లకు చెల్లిస్తున్న కమీషన్‌తో పోల్చి తెలంగాణ పరిస్థితినీ ప్రజల ముందుంచాలి. అసలు కనువిప్పు కలిగించాల్సిన సమస్య రేషన్ దుకాణం దగ్గరే ఉంది.**

వృద్ధుల వేలిముద్రలు పడక గంటల తరబడి మళ్లీ మళ్లీ ప్రయత్నించాల్సి వస్తోంది. వినియోగదారుడికీ, డీలర్‌కీ ఇబ్బందే. స్మార్ట్ కార్డు ఇచ్చి స్మార్ట్ సమస్యలు సృష్టించడం ఎందుకు? వేలిముద్ర విఫలమైతే ప్రతి రేషన్ దుకాణంలో ఐరిస్ స్కానింగ్ సౌకర్యం తప్పనిసరి చేయాలి. సాంకేతిక వైఫల్యం కారణంగా అర్హుడి రేషన్ ఆగకూడదు. ఇంకో మానవీయ ప్రశ్న ఉంది. ఇంటినుంచి బయటకు వెళ్లలేని వృద్ధ దంపతులు, మంచానికే పరిమితమైన వికలాంగులు, కుటుంబ సభ్యులు అందుబాటులో లేని ఒంటరి వృద్ధులు రేషన్ దుకాణానికి ఎలా వస్తారు? పింఛన్ గడపవద్దకు అందించే విధానం ఉన్నప్పుడు, అత్యవసర పరిస్థితుల్లో రేషన్‌ను కూడా వారి గడప వద్దకే చేర్చే ప్రత్యేక వ్యవస్థ ఎందుకు ఉండకూడదు? అధీకృత ప్రతినిధి లేదా ప్రత్యేక మొబైల్ పంపిణీ ద్వారా సరఫరా చేయాలి. కుటుంబ సభ్యులు ఎవరూ అందుబాటులో లేకపోతే ప్రభుత్వం లేదా గ్రామస్థాయి యంత్రాంగం బాధ్యత తీసుకోవాలి. సంక్షేమాన్ని ప్రకటించడం ప్రభుత్వ విజయం కాదు.. పౌరసరఫరాల శాఖ దగ్గర మరో లెక్క కూడా స్పష్టంగా ఉండాలి. రాష్ట్రంలో పాత కార్డులు ఎన్ని, కొత్తగా మంజూరైనవి ఎన్ని, తొలగించినవి ఎన్ని, పెండింగ్ దరఖాస్తులు ఎన్ని, కొత్త కార్డుల ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు ఎన్ని అనే గణాంకాలను జిల్లాల వారీగా విడుదల చేయాలి. కార్డు ఇచ్చామని ప్రకటించడం ఒకటైతే, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి కార్డు చేరడం మరోటి. సన్నబియ్యం పంపిణీపైనా ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలి. 48లక్షల కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తున్నప్పుడు నెలకు ఎంత ధాన్యం అవసరం? కొనుగోలు, మిల్లింగ్, రవాణా, నిల్వ, పంపిణీతో కలిపి ప్రభుత్వంపై పడే భారం ఎంత? కేంద్రం అందించే ఐదు కిలోల ధాన్యంతో రాష్ట్రం అందించే అదనపు కిలో ఎలా కలుస్తోంది? రేషన్ వ్యవస్థలో మార్పు అంటే కార్డు రూపం మార్చడం మాత్రమే కాదు. అర్హత గుర్తింపు నుంచి ధాన్యం కొనుగోలు వరకు, గోదాము నుంచి డీలర్ దుకాణం వరకు, అక్కడి నుంచి లబ్ధిదారుడి గడప వరకు ప్రతి దశను పౌరసరఫరాల శాఖ పర్యవేక్షించాలి. నెలవారీగా, జిల్లాల వారీగా పంపిణీ, మిగులు, తిరస్కరణలు, బయోమెట్రిక్ విఫలతలు, ఫిర్యాదుల పరిష్కారంపై ప్రజలకు డ్యాష్‌బోర్డు తరహాలో వివరాలు అందుబాటులో ఉంచాలి. అప్పుడు బొమ్మలపై జరిగే రాజకీయ వివాదాలకంటే సేవలపై ప్రజల తీర్పే ముఖ్యమవుతుంది. రేషన్ దుకాణంలో వృద్ధులకు ప్రత్యేక క్యూలు, వికలాంగులకు ప్రాధాన్యత, యంత్రం పనిచేయని రోజుల్లో ప్రత్యామ్నాయ ధ్రువీకరణ వంటి ఏర్పాట్లు కూడా తప్పనిసరి కావాలి. డీలర్‌ను కూడా సమస్యల మధ్య ఒంటరిగా వదిలేయకూడదు. వేలిముద్రలు పడకపోయినా, నెట్‌వర్క్ పనిచేయకపోయినా, యంత్రం మొరాయించినా వినియోగదారుడి ఆగ్రహాన్ని డీలరే ఎదుర్కొంటాడు. అందుకే న్యాయమైన కమీషన్‌తోపాటు పరికరాల నిర్వహణ, ఇంటర్నెట్, విద్యుత్ వంటి సాంకేతిక సమస్యలకు ప్రభుత్వం ప్రత్యేక బాధ్యత తీసుకోవాలి. ప్రజల హక్కు పొందడానికి మధ్యవర్తి అవసరం లేని వ్యవస్థను నిర్మించాలి. ఫిర్యాదు చేస్తే సమయ పరిమితిలో పరిష్కారం చూపాలి. తప్పిదం జరిగితే బాధ్యులపై చర్య ఉండాలి. ఇదే నిజమైన పారదర్శకత, ఇదే బాధ్యతాయుతమైన సంక్షేమ పాలన. బొమ్మ ఎవరిదన్నది రాజకీయాలకు వదిలేద్దాం. కానీ



పేదవాడి చేతిలోని కార్డు ఆకలి ముందు పని చేస్తుందా? అన్నదే ప్రభుత్వానికి అసలు పరీక్ష. కేంద్రం తన వాటా చెప్పాలి. రాష్ట్రం తన వాటా చెప్పాలి. డీలర్ కమీషన్ చెప్పాలి. సన్నబియ్యం వ్యయం చెప్పాలి. కార్డు తయారీ ఖర్చు చెప్పాలి. అప్పుడు ప్రజలే ఎవరి పాత్ర ఎంతన్నది నిర్ణయిస్తారు. బొమ్మల పంచాయితీ ముగియాలి. బియ్యం లెక్క తేలాలి. డీలర్‌కు న్యాయం జరగాలి. వేలిముద్ర విఫలమైతే ఐరిస్ రావాలి. గడప దాటలేని వృద్ధుడి గడపకే రేషన్ చేరాలి. అప్పుడే స్మార్ట్ కార్డు నిజమైన ఆత్మగౌరవ పత్రం అవుతుంది. లేకపోతే కార్డు కొత్తదే.. పేదవాడి కష్టం మాత్రం పాతదే!.

# హుందాతనం కోల్పోతున్న రాహుల్

రాజకీయాల్లో హుందాతనం అవసరం. సమయానుకూలంగా మంచిగా మాట్లాడేలా వ్యవహరించాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. అందులోనూ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తికి ఇవన్నీ అవసరం. ప్రతిపక్ష నేతగా సమర్థత ఉంటేనే రాణిస్తారు. అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైనా చెల్లుతుంది. కానీ ప్రతిపక్షనేతగా రాణించాలంటే ప్రజల్లో తన వ్యక్తిత్వం కూడా పెంచుకోవాల్సి ఉంటుంది. మాటలు, చేతలు అన్నీ హుందాగా ఉండేలా చూసుకోవాల్సి ఉంటుంది. లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ ఈ మధ్య మరీ దిగజారి పోయారు. మాటల్లో హుందాతనం లేదు. చేతల్లో అంతకన్నా లేకుండా పోయింది. సర్కస్‌లో జోకర్‌లా, డ్రామాల్లో విదూషకుడిలా ఆయన ప్రవర్తిస్తున్న తీరు జుగుప్స కలిగిస్తోంది. లోక్‌సభలో మాట్లాడాల్సిన సమయంలో మాట్లాడరు. మాట్లాడితే పస ఉండడం లేదు. సమస్యలపై అవగాహన ఉండడం లేదు. విషయంపై పట్టు ఉండడం లేదు. ఇవన్నీ కలగలిపి రాహుల్ గాంధీ విపక్ష నేతగా పూర్తిగా విఫలం అవుతూ వస్తున్నారు. ఇటీవల వరుసగా పార్లమెంట్ సమావేశాలు దెబ్బతినడానికి ప్రధాన కారణం కూడా రాహుల్ అన్న విషయం మరచిపోరాదు. తాజాగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంతగా దిగజారిపోయారో అనడానికి నిదర్శనంగా నిలిచాయి. ఆలింగనాలే ప్రధాన మంత్రి మోదీ విదేశీ దౌత్యం అంటూ... లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు..ఆయన ఆహార్యం సామాన్యులకు కూడా వెగటు పుట్టించేలా ఉన్నాయి. అహంకారం హద్దులు దాటి రాహుల్ నోరుజారుతున్నారనడానికి ఇంతకన్నా నిదర్శం అక్కర్లేదు. ఇది ఓ రకంగా భారత ప్రతిష్ఠను దిగజార్చేలా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నేతను గతంలో ఎప్పుడూ చూడలేదని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ నిజం. ఎందుకంటే భారత దౌత్యంపై రాహుల్ చేసినవి దిగజారుడు వ్యాఖ్యలు చూశాక ఇలాంటి ప్రతిపక్ష నేత ఉన్నందుకు దేశ ప్రజలు సిగ్గుపడాలి. ఆయన ప్రవర్తన ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. రాహుల్ వ్యాఖ్యలు విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయి. ఎందుకంటే రాహుల్ అహంకారంతో చేసిన వ్యాఖ్యలు వ్యవహరించిన తీరు పిచ్చిగా మారుతోందనడానికి చెప్పడానికి సిగ్గుపడాల్సిన పనిలేదు. భావి భారత ప్రధాని అని కాంగ్రెస్ శ్రేణులంతా పొగడుతున్న వేళ..ఆయన భాషను, ఆహార్యాన్ని చూస్తుంటే..ఇతనూ ఒక నేతేనా అన్న సందేహం కలుగక మానదు. ఇలాంటి వారిచేతిలో భారత్ పదిలంగా ఉండగలదా అన్న భయం కలుగుతోంది. భారతదేశాన్ని నడపడానికి సుదీర్ఘ అనుభవం కావాలి. పనికిమాలిన నాటకాలు కాదు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని జోకర్లని పిలవడం, మోడీని, అమిత్ షాలను కట్టగట్టి తిట్టడం పరిధికి మించిన విషయం. రాహుల్ వాడుతోన్న భాష మూర్ఖత్వాన్ని, నిరాశను తెలిజేస్తున్నాయి. ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చెప్పుకోవాలి. అలాగే విదేశాల్లో వివిధ నేతలతో మోడీ ఆలింగనాలపైనా కువ్యాఖ్యలు చేశారు. నిజానికి ఓ ప్రతిపక్షనేతగా ఉన్న వ్యక్తి విదేశీ నాయకులపై రాజకీయ వ్యాఖ్యలు చేసేటప్పుడు గౌరవప్రదమైన వైఖరి ప్రదర్శించాల్సి ఉంటుంది. తానొక విపక్షనేతను అన్నది మరచి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయాలకు పారాకాష్టగా చూడాలి. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర తరవాత ఆయన నాయకత్వం పట్ల ప్రజల్లో కొంత విశ్వసనీయతను పెంపొందించిందనడంలో సందేహం లేదు. ఆ యాత్రతో ఆయన ప్రజల మనిషిగా మారడానికి తపించారు. అయితే సార్వత్రక ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌ను మళ్లీ ఒక కుటుంబ వ్యవస్థగా మార్చేయడంతో భారత్ జోడో యాత్ర నాటి ఆదర్శం లేకుండా పోయింది. ఇప్పుడు జన్‌జి అంటూ మాట్లాడుతున్న రాహుల్ వారికి పార్టీలో అవకాశం ఇవ్వలేక పోయారు. ప్రియాంకగాంధీని



వయనాడ్ నుంచి లోక్‌సభకు ఎన్నిక చేయించుకున్నారు. తల్లి సోనియాను రాజ్యసభకు పంపారు. తాను రాయబరేలి నుంచి ఎన్నికయ్యారు. ఇది కుటుంబ పార్టీ అనకుండా ఎలా ఉండగలం. వృద్ధనేతలంతా కాంగ్రెస్‌లో పాతుకు పోయారు. యువ నేతలను దరిచేరనీయకుండా చూసుకుంటున్నారు. వీరు జన్‌జీ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. తాను దక్షిణాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, తన సోదరుడు ఉత్తరాదికి ప్రాతినిధ్యం వహిస్తున్నాడని, తద్వారా తాము ఈ సువిశాల దేశాన్ని సమైక్యం చేస్తున్నామని ప్రియాంక చెప్పుకోవడం సిగ్గుచేటు. 2024 సార్వత్రక ఎన్నికలలో 99 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించడంతో రాహుల్ విధేయులు ఆయనను కాబోయే ప్రధానమంత్రి అని కీర్తించడం ప్రారంభించారు. కొందరు మేధావులు, పాత్రికేయులు కూడా ఆ కీర్తనకు వంతపాడుతూ వచ్చారు. రెండు సంవత్సరాల తరువాత ఇప్పుడు వెనుతిరిగి చూస్తే అంత సీన్ రాహుల్‌కు లేదని అనిపిస్తోంది. తాజాగా రాహుల్ చేష్టలు, వ్యాఖ్యలు ఆయనలో నాయకత్వ పటిమ లేదని నిరూపించాయి. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ క్రమంగా వెనుకపడిపోతోంది. కాంగ్రెస్ పతనాన్ని రాహుల్‌గాంధీ నిలువరించలేక పోతున్నారు. ప్రధానమంత్రి పదవి విషయంలో నరేంద్ర మోదీతో పోలిస్తే .. రాహుల్‌లో క్రమశిక్షణ, హుందాతనం, విద్యార్హతలు, నాయకత్వ నైపుణ్యాలు ఎక్కడా కనిపించవు. సమయానుకూలంగా ఏదో ఓ సమస్యపై మాట్లాడడం, విదేశాలకు చెక్కేయడం అలవాటు చేసుకున్నారు. అక్కడా భారత పరువు పోయేలా మాట్లాడడం కూడా అలవాటు చేసుకున్నారు. 'ఓటు చోరీ'పై ఇలాగే చేశారు. ప్రతిపక్ష నేతగా ప్రధాని కన్నా ఎక్కువ కష్టపడాలి. ఎక్కువగా కృషి చేయాలి. యూపీఏ అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో రాహుల్ మంత్రిపదవిని చేపట్టేందుకు అంగీకరించలేదు. దీంతో ఆయనకు అధికారంలో ఉండడం ఎలా అన్నది కూడా తెలియదు. ప్రస్తుత కల్లోల అంతర్జాతీయ పరిస్థితులలో ఈ సువిశాల దేశానికి ప్రభావశీల ప్రధానమంత్రి కాగలరని భారతీయ ఓటర్లు మాత్రం ఎలా నమ్ముతారు. గతంలో చేసిన తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోలేని రాహుల్, ఇప్పటికీ పదేపదే అవే తప్పులు చేయడంతో పాటు, రాజకీయ హుందాను కోల్పోతున్నారు. 2019లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ నిర్వహించిన 'చౌకీదార్ చోర్' ప్రచారం ఘోరంగా విఫలమవడమే కాకుండా కాంగ్రెస్‌నే ఎదురు దెబ్బతీసింది. అయినప్పటికీ పాలనా వైఫల్యాలు లేదా తన సొంత పార్టీని గ్రామస్థాయి నుంచి పటిష్ఠం చేయడంపై దృష్టి పెట్టకుండా ప్రధాన మంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేయడం ద్వారా మరింతగా దిగజారిన నేతగా ప్రజల్లో చులకన భావం మూటకట్టుకుంటున్నారు. ఇలాంటి వ్యక్తి నిజానికి ప్రతిపక్ష నేతగా కూడా పనికిరాడు. ఇక ప్రధానిగా కావాలనుకంటున్న ఇతనికి వందిమాగధులు చేస్తున్న పొగడ్తలతో ఉబ్బిపోవడం తప్ప మరోటి తెలియడం లేదు. స్వయం ప్రకటితంగా ఇక తానే భావి ప్రధాని అనుకోవడంతో వచ్చిన మానసిక వైకల్యంగా చూడాలి. వీటిని అధిగమించితే తప్ప సమర్థనేతగా రాహుల్ రాణించడం కష్టం.

## చర్చలకు రాకుండా మోసపూరిత వ్యవహారం

### ఇరాన్‌కు మరోమారు ట్రంప్ అల్టిమేటం

### ఇరాన్‌ను లొంగదీసుకునే ప్రత్యామ్నాయాలపై గురి

వాషింగ్టన్,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్ నాయకత్వానికి అల్టిమేటం ఇచ్చారు. అమెరికాతో ఒప్పందం చేసుకోవాలని.. అలాకాకపోతే పూర్తిగా లొంగిపోవాలని తేల్చి చెప్పారు. సోమవారం తన సొంత సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ది ట్రూత్ సోషల్‌లో ఓ సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ఇరాన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఇరాన్ మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఇరాన్ చర్చల కోసం తమను ప్రాధేయపడిందని, ఇప్పుడు బహిరంగంగా చర్చలు కుదరవంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరాన్ దీన్ని అంగీకరించినా.. అంగీకరించకపోయినా.. దశాబ్దాలుగా వాళ్లు సృష్టించిన ఓ సమస్యకు పరిష్కారం గురించి మేము మాట్లాడుతున్నాం. హోర్ముజ్‌పై తమ నియంత్రణ కొనసాగుతుందని ఇరాన్ నాయకత్వం ఎప్పటిలాగే వ్యర్థమైన మాటలు చెబుతోంది. కానీ, హోర్ముజ్ జలసంధి ఇప్పటికే అమెరికా నియంత్రణలో ఉంది. హోర్ముజ్ 'ది యునైటెడ్ స్టేట్స్ వాల్ ఆఫ్ స్టీల్' కంట్రోల్‌లో ఉంది. జలసంధిలో ప్రయాణం పూర్తిగా అమెరికా ఇష్టాయిష్టాలపైనే ఆధారపడి ఉంటుంది. ఇరాన్ వద్ద ఎప్పటికీ అణ్వాయుధం ఉండదు' అని స్పష్టం చేశారు. పశ్చిమాసియాలో యుద్ధాన్ని ముగించడం కోసం అమెరికా పెట్టిన షరతులను ఇరాన్ అంగీకరించట్లేదు. ఈ నేపథ్యంలోనే టెహ్రాన్‌ను టార్గెట్ చేసేందుకు కొత్త మార్గాలు వెతకాలని అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై ఒత్తిడి తెచ్చి, దాని అణు కార్యక్రమాలను నిలిపివేసేలా చేయడం కోసం వినూత్న, సంప్రదాయేతర సూచనలు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. దీంతో ఇప్పటి వరకు టెహ్రాన్‌పై దాడులకు వాషింగ్టన్ అమలు చేసిన వ్యూహాన్ని సెంట్రల్ కమాండ్ అధికారులు పునఃపరిశీలిస్తున్నారని సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా కథనాలు వెల్లడించాయి. ఇరాన్‌పై భారీ స్థాయిలో దాడులు చేపడతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గతవారం హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే, సౌదీ అరేబియా యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ జోక్యంతో భీకర దాడుల నుంచి ట్రంప్ వెనక్కి తగ్గారు. కాగా.. అధ్యక్షుడి హెచ్చరికల కంటే ముందే అమెరికా సెంట్రల్ కమాండ్ తమ బలగాలకు ఈ-మెయిల్ పంపించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌ను తిరిగి చర్చలకు తీసుకురావడమే లక్ష్యంగా అమెరికా కొన్ని వారాలుగా నిరంతర వైమానిక దాడులు చేస్తూనే ఉంది. అయినప్పటికీ ఒప్పందం కుదిరే సూచనలు కనిపించకపోవడంతో.. టెహ్రాన్‌ను శిక్షించడంపై అగ్రరాజ్యం ఇప్పుడు దృష్టి సారించినట్లు సమాచారం.ఒప్పందంపై తుది నిర్ణయానికి రావడానికి ఇరాన్‌కు 'చివరి అవకాశం' ఇచ్చామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో చేపట్టిన దాడులకంటే తీవ్రంగా ఇరాన్‌పై విరుచుకుపడడానికి తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కానీ యుద్ధం ముగింపునకు దౌత్య మార్గాలు అనుసరించాలని ఇరాన్‌తో సహా సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ చేసిన అభ్యర్థనల మేరకు సైనిక దాడిని నిలిపివేశామన్నారు. ప్రస్తుతం ఇరుదేశాల ప్రతినిధుల మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయన్నారు. ఈ అవకాశాన్ని వారు వినియోగించుకోకపోతే ఇక టెహ్రాన్‌ను వదిలే సమస్యే లేదన్నారు. మరోవైపు మంగళవారం తెల్లవారుజామున కువైట్, ఇరాక్‌లోని అమెరికా స్థావరాలపై ఐఆర్‌జీసీ డ్రోన్ దాడులు చేపట్టింది.



## ప్రధాని మోడీపై మైనర్ బాలిక వ్యాఖ్యల కేసు

### క్షమించానని..కేసులతో వేదించమని ప్రధాని హామీ

### కేసును వెనక్క తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసు ప్రకటన

న్యూఢిల్లీ,

నీట్ పేపర్ లీక్ ఆందోళనల్లో భాగంగా ప్రధాని మోదీపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన మైనర్ బాలికపై కేసును కొనసాగించబోమని దిల్లీ పోలీసు వర్గాలు స్పష్టం చేశాయి. ఈ ఘటనకు సంబంధించి నోయిడా పోలీసులు ఇటీవల జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి దిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. ఆమె వ్యాఖ్యలు ప్రధాని పదవిని అగౌరవపర్చేలా, శాంతియుత పరిస్థితులకు భంగం కలిగించేలా ఉన్నాయంటూ అందిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైంది. అయితే, ప్రస్తుతం ఆ కేసును బాలికపై కొనసాగించడం లేదని పోలీసులు వెల్లడించారు. తన కుమార్తెపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో పోలీసులు వయసు 25 ఏళ్లుగా నమోదు చేశారని.. కానీ, ఆమె వయసు 15 ఏళ్లే అని తన తల్లి చెప్పిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈ క్రమంలోనే బాలిక తల్లి తప్పు తెలుసుకుని ప్రధాని మోదీకి క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే. తన కుమార్తెను క్షమించి గొప్ప మనసు చాటుకున్నారని ఆమె ప్రధానిని కొనియాడారు. 18 ఏళ్లలోపు పిల్లలకు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలను నిషేధించాలని ఆమె సూచించారు. చిన్నారులకు తెలియక సులభంగా ఇతరుల ప్రభావానికి లోనయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. వారి దృష్టి చదువులపైనే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జంతర్‌మంతర్ నిరసనల సందర్భంగా ప్రధానిని ఉద్దేశించి అసభ్యపదజాలంతో మాట్లాడిన బాలికపై కేసు పెట్టవద్దని ఢిల్లీ పోలీసులు నిర్ణయించినట్టు జాతీయ మీడియాలో కూడా కథనాలు వెలువడ్డాయి. ఈ ఉదంతానికి సంబంధించి తొలుత నోయిడా పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ ఫైల్ చేసిన విషయం తెలిసిందే. ఆ తరువాత ఢిల్లీ పోలీసులు ఈ ఉదంతంపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో బాలిక ప్రధానికి క్షమాపణ చెబుతూ వీడియో రిలీజ్ చేసింది. తనకు 15 ఏళ్లేనని, నిరసన వద్ద ఇతరుల ప్రభావానికి లోనై అలాంటి వ్యాఖ్యలు చేశానని వివరణ ఇచ్చుకుంది. ఇది తన చివరి తప్పిదమని కూడా చెప్పింది. ఈ క్రమంలో ప్రధాని మోదీ కూడా సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తప్పుదారి పట్టిన పిల్లలను క్షమించాలని అభిప్రాయపడ్డారు. వారిని శిక్షించడం, కోర్టుల చుట్టూ తిప్పడం వల్ల ప్రయోజనం ఉండదని అన్నారు. బాలిక తల్లి కూడా ఈ ఉదంతంపై స్పందించారు. తన కుమార్తెను క్షమించిన ప్రధాని ఆమెకు జీవనదానం చేశారని అన్నారు. బాలికపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా వాడకుండా మైనర్లపై నిషేధం ఉండాలని కూడా అభిప్రాయపడ్డారు. అయితే తన కుమార్తెను ప్రధాని క్షమించినా పోలీసులు ఇంకా ఎఫ్ఐఆర్‌ను వెనక్కు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బాలిక చేసిన తప్పునకు పశ్చాత్తాపడుతోందని చెప్పారు. తప్పుదారి పట్టిన చిన్నారులను క్షమించాలని, సన్మార్గంలో నడిపించాలని ప్రధాని చెప్పినా పోలీసులు ఇంకా ఎఫ్ఐఆర్ వెనక్కు తీసుకోలేదని అన్నారు. పెద్దల విషయంలో తన కూతురు అసభ్య పదజాలం వాడి ఉండాల్సింది కాదని అన్నారు. నిరసన తెలిపేందుకు, వివిధ వేదికల్లో తమ అభిప్రాయాలను వినిపించేందుకు యువతకు హక్కు ఉన్నప్పటికీ అసభ్య భాష మాత్రం వాడకూడదని బాలిక తల్లి అభిప్రాయపడ్డారు. పుట్టిన రోజుకోసం దుస్తులు కొనుక్కుంటానని జులై 23న తన కుమార్తె బయటకు వెళ్లిందని చెప్పారు. ఆమె వైరల్ వీడియోను బంధువులు పంపించాకే ఈ విషయం తమకు తెలిసిందని చెప్పారు. 'ఘటన గురించి వెలుగులోకి వచ్చాక మేము ముఖం దాచుకుని బయటకు వెళ్లాల్సి వస్తోంది. గతంలో ఉన్న ప్రాంతం నుంచి మేము మరో చోటకు మారిపోయాము. తరచూ మకాం మార్చాల్సి వస్తోంది. బాలిక మైనర్ అని ఇప్పటికే నిర్ధారణ అయ్యింది. కానీ ఆమెపై ఎఫ్ఐఆర్ మాత్రం ఇంకా వెనక్కు తీసుకోలేదు' అని బాలిక తల్లి తెలిపారు. బాలిక కూడా క్షమాపణ చెప్పిన విషయాన్ని పేర్కొన్నారు. 'ప్రధాని స్వయంగా ఆమెను క్షమించినప్పుడు పోలీసులు కూడా కేసు క్లోజ్ చేసి ఎఫ్ఐఆర్‌ను వెనక్కు తీసుకోవాలి' అని అభ్యర్థించారు. తమకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని కూడా స్పష్టం చేశారు.

న్యూస్ వార్
వార్తా పత్రిక

# కల్యాణలక్ష్మి నిలిపివేతపై ఉద్దేశ్య పూర్వకంగానే ప్రభుత్వ నిర్లక్ష్యం

## ఈ దేశంలో ఉండాలంటే వందేమాతరం పాడాల్సిందే..!




**చౌటుప్పల్ ఆగస్టు 17 (న్యూస్ వార్)**

ఏఐసీసీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో వందేమాతరం గీతాన్ని పూర్తిగా ఆలపించకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించిన సోనియా గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీలు దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలంటూ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ గేయాన్ని అవమానించి దేశ ప్రజల మనోభావాలను అవమానించారని ఈ ఘటనపై కాంగ్రెస్ కేంద్ర, రాష్ట్ర నాయకులు దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పేదలకు వరం

### -మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



**చండూరు ఆగస్టు 17 (న్యూస్ వార్)**

మున్సిపాలిటీలోని గండూరి సత్యనారాయణ నూతన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశ కార్యక్రమము చండూరు మున్సిపాలిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పేదల సొంత ఇంటికాలను నెరవేర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో కుటుంబాలకు సంతోషాన్ని అందిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు ఒక వరం లాంటిదని తెలిపారు ఈ సందర్భంగా గండూరి సత్యనారాయణ దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## తేలుకుంట్ల సత్తయ్య సరోజినమ్మ జ్ఞాపకార్థం బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ

**ఆగస్టు 17 న్యూస్ వారు**

ప్రయాణికుల సౌకర్యార్థం హైదరాబాదు రోడ్లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు టిఆర్ఎస్ పార్టీ నాయకుడు తేలుకుంట్ల చంద్రశేఖర్ తన తల్లిదండ్రులైన తేలుకుంట్ల సరోజినమ్మ సత్తయ్య గార్ల జ్ఞాపకార్థం అత్యాధునికమైన ప్రయాణ ప్రాంగణాన్ని నిర్మించడానికి వారి శ్రీమతి మున్సిపల్ కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారితో కలిసి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ అతి త్వరలోనే బస్సు షెల్టర్ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలియజేశారు.









### రాజగోపాల్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని దొంగ కుక్క కథతో పోల్చిన కూసుకుంట్ల

### పండ్ల బండ్ల నుండి ఫ్యాక్టరీల వరకు వసూల్రాజ... గోపాల్

### రేవంత్ రాష్ట్రానికి, రాజగోపాల్ ఈ నియోజకవర్గానికి పట్టిన శని

**చండూరు ఆగస్టు 17 (న్యూస్ వార్)**

బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల పరిరక్షణ కోసంమహిళలు, పార్టీ కార్యకర్తలతో కలిసి చండూరు పట్టణ సెంటర్లో నడిరోడ్డుపై బైఠాయించి భారీ ధర్నా నిర్వహించటంతోపాటు, స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి వైఖరి పై తీవ్రమైన విమర్శలు చేశారు. నియోజకవర్గస్థాయిలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ ధర్నాలో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లు తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకూడదనే గొప్ప సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. కల్యాణలక్ష్మి పథకం తొలుత రూ.50 వేల ఆర్థిక సహాయంతో ప్రారంభమై అంచలంచలుగా రూ.1,00,116 కు పెరిగి లక్షలాది పేద కుటుంబాలకు అండగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణలోని లక్షలాది కుటుంబాలల్లో వెలుగు నింపినకళ్యాణ లక్ష్మి పథకాన్ని నీరు కార్చటానికి ప్రయత్నిస్తున్నారని, ఇదే బాటలో రైతుబంధును కూడా చేర్చే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నట్లు కనిపిస్తుందని అన్నారు. ఒక నియోజకవర్గంలోనే ప్రతి సంవత్సరం సుమారు 3,500 మంది వరకు కల్యాణలక్ష్మి లబ్ధిదారులు ఉంటారని, ఇలాంటి పథకం పేదలకు ఎంత అవసరమో దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చున్నారు. పేద కుటుంబాల ఆడబిడ్డలకు అండగా నిలిచిన ఈ పథకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ నిలిపివేయడానికి వీల్లేదని స్పష్టం చేశారు.

**ప్రభుత్వ వైఖరిపై అనుమానాలు**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలపై హైకోర్టులో కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై ప్రభాకర్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకాలకు సంబంధించి కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత కూడా ప్రభుత్వం తరఫున సమర్థవంతంగా న్యాయపోరాటం ఎందుకు చేయడం లేదని, లక్షల రూపాయలు జీతం తీసుకుంటున్న ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ ఏం చేస్తున్నారు అంటూ ప్రశ్నించారు. పేదల కోసం అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి పథకాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని. కోర్టులో పథకం తరఫున బలమైన వాదనలు వినిపించి, పేద కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు అన్నారు. ఒకవేళ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించకపోతే తాను బీఆర్ఎస్ పార్టీ అనుమతితో తన స్వంత ఖర్చులతో ప్రజల తరఫున కోర్టుకు వెళ్లిన్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నాను అని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సంక్షేమానికి సంబంధించిన పథకాలపై నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తోందని ఆయన విమర్శించారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పై కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తీవ్ర విమర్శలుస్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై కూడా ప్రభాకర్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రాజగోపాల్ రెడ్డి రాజకీయ ప్రస్థానాన్ని దొంగ కుక్క కథతో పోల్చుతూ పిట్ట కథని చెప్పి ధర్నాలో పాల్గొన్న ప్రజలను నవ్వించారు. మండలానికి షాడో ఎమ్మెల్యే తయారుచేసి అతని ద్వారా వసుళ్ళకు పాల్పడుతున్నాడంటూ చండూరులో బస్సు షెల్టర్ నిర్మాణం విషయంలో పండ్ల బండ్లను కూడా వదల్లేదని వైన్ షాపులు రియల్ ఎస్టేట్లు కాంట్రాక్టర్లు హాస్పిటల్లోనూ దేన్నీ వదలకుండా వసుళ్ళు చేస్తున్నాడని అన్నారు. రాజగోపాల్‌రెడ్డి రోజుకో రకమైన ప్రకటన చేస్తూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు. ఒకరోజు మంత్రి పదవి కావాలని, మరోరోజు పదవులు అవసరం లేదని, ఇంకో రోజు ప్రభుత్వంపై పోరాటం చేస్తానని మాట్లాడుతున్నారని విమర్శించారు. అధికార పార్టీలో ఉండి ప్రతిపక్ష నేతలా మాట్లాడటం రాజగోపాల్‌రెడ్డికే చెల్లిందని, కల్యాణలక్ష్మిపై కోర్టు ఉత్తర్వులు వచ్చిన నేపథ్యంలో పేదల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదు? అని ప్రశ్నించారు. ప్రజల సమస్యలపై రాజగోపాల్‌రెడ్డి మాటలకు, చేతలకు పొంతన లేదని విమర్శించారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తాను ఎమ్మెల్యేగా ఈనియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చౌటుప్పల్, చండూరు రెవెన్యూ డివిజన్లు, మర్రిగూడ, చౌటుప్పల్‌లో ఆసుపత్రులు, పైలాన్ పార్క్, వందల కోట్ల రూపాయలతో గ్రామాల్లో సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, మండలాల అంతర్గత రహదారులు, శివన్నగూడెం ప్రాజెక్టు, చండూరులో వివిధ రహదారి అభివృద్ధి పనులు చేపట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అని గుర్తుచేశారు. “మంత్రి పదవి వస్తేనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందనుకోవడం సరికాదు. ఎమ్మెల్యేగా ఉన్నా ప్రజల కోసం పనిచేసే చిత్తశుద్ధి ఉండాలి. పదవులు, రాజకీయ ప్రయోజనాల కంటే ప్రజల సమస్యలే ముఖ్యమని గుర్తించాలి అని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాలతో తెలంగాణ ప్రజలు, మునుగోడు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలంగాణకు, రాజగోపాల్‌రెడ్డి మునుగోడు నియోజకవర్గానికి అరిష్టంగా మారారని ప్రభాకర్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికైనా రాజగోపాల్‌రెడ్డికి ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని, పేద కుటుంబాల తరఫున న్యాయపోరాటం చేయాలని ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పేదల సంక్షేమ పథకాలను కాపాడే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో కలిసి నిరంతరం పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్వాయి స్రవంతి రెడ్డి, మాజీ ఎండపీపీ తోకల వెంకన్న, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, కౌన్సిలర్ తెలుకుంట్ల రాజకుమారి, మహిళా అధ్యక్షురాలు పెండ్యాల గీత, సంగెపు సువర్ణ, ఇరిగి రామన్న మొదలైన వారు పాల్గొన్నారు

## నాంపల్లి మండల కేంద్రంలో బస్‌స్టాండ్ ఏర్పాటు చేయాలి

**ఆగస్టు 17 (న్యూస్ వార్)**

మండల కేంద్రంలో బస్‌స్టాండ్ ఏర్పాటు చేయాలని కోరుతూ సామాజిక వేత్త కర్నాటి శ్రీహరి సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ శర్మకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కర్నాటి శ్రీహరి మాట్లాడుతూ నాంపల్లి మండల కేంద్రంలో బస్‌స్టాండ్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండల కేంద్రం చుట్టుపక్కల గ్రామాలకు ప్రధాన రవాణా కేంద్రంగా ఉన్నప్పటికీ, ప్రయాణికులు ప్రధాన రహదారి పక్కనే బస్సుల కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి ఉందన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఎండ, వర్షాల సమయంలో ఇబ్బందులు పడుతున్నారని, బస్సులు రహదారిపై నిలిచే కారణంగా ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాల ముప్పు కూడా ఏర్పడుతోందని పేర్కొన్నారు. నాంపల్లి మండల కేంద్రంలో అనువైన స్థలాన్ని గుర్తించి, ప్రయాణికుల నిరీక్షణ గది, తాగునీరు, మరుగుదొడ్లు, షెడ్లు, బస్సుల పార్కింగ్ తదితర మౌలిక సదుపాయాలతో కూడిన శాశ్వత బస్‌స్టాండ్‌ను ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆయన కోరారు. ప్రజల దీర్ఘకాలిక సమస్యగా ఉన్న బస్‌స్టాండ్ ఏర్పాటుపై అధికారులు సానుకూలంగా స్పందించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని కర్నాటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు.




## టంప్ సుంకాల నిర్ణయాలపై చిక్కులు

### న్యాయస్థానాల్లో సవాల్ చేసిన 25 రాష్ట్రాలు

**వాషింగ్టన్,**

సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల తీసుకున్న నిర్ణయం ఇప్పుడు న్యాయపరమైన చిక్కుల్లో పడింది. భారత్‌తో సహా 60 భాగస్వామ్య దేశాలపై ట్రంప్ విధించిన కొత్త పన్నులను సవాలు చేస్తూ.. అమెరికాలోని 25 డెమొక్రటిక్ పార్టీ నేతృత్వంలోని రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ ప్రభుత్వం తమ చట్టబద్ధమైన పరిమితులను దాటి వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ దావా వేశాయి. న్యూయార్క్‌లోని 'యుఎస్ కోర్ట్ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్'లో 25 రాష్ట్రాల కూటమి ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. వెట్టి చాకిరీ ద్వారా తయారుచేసిన వస్తువుల దిగుమతులపై సరైన నిషేధం అమలు చేయడం లేదనే ఆరోపణలతో గత నెలలో ట్రంప్ ప్రభుత్వం సుంకాలను విధించింది. భారత్ సహా దాదాపు 60 భాగస్వామ్య దేశాల నుంచి వచ్చే దిగుమతులపై 10 శాతం నుంచి 12.5 శాతం వరకు కొత్త సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. ఈ సుంకాల వల్ల వినియోగదారులు, వ్యాపారాలపై భారం పడుతుందన్న 25 రాష్ట్రాలు ఇప్పుడు కోర్టును ఆశ్రయించాయి. ఇంతకుముందు కూడా ట్రంప్ విధించిన అనేక సుంకాల నిర్ణయాలు అమెరికా కోర్టులలో చట్టపరమైన చిక్కులను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ కొత్త టారిఫ్‌లపై నమోదైన కేసు ట్రంప్ వాణిజ్య విధానాలకు మరో పెద్ద పరీక్షగా మారనుంది. ప్రారంభంలో భారత్‌పై 12.5 శాతం టారిఫ్ విధించాలని ప్రతిపాదించినప్పటికీ.. వెట్టి చాకిరీ నిరోధక చట్టాల అమలును భారత్ వేగవంతం చేయడంతో ఈ పన్నును 10 శాతానికి తగ్గించారు. చమురు, సహజ వాయువు, ఎరువుల దిగుమతులకు, అలాగే యూఎస్-మెక్సికో-కెనడా వాణిజ్య ఒప్పందం పరిధిలోకి వచ్చే వస్తువులకు ఈ పన్నుల నుంచి మినహాయింపు ఇచ్చారు.

## ఎపి రైతులకు ప్రభుత్వం శుభవార్త

**అమరావతి**

రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఖరీఫ్ పంటల బీమా గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఖరీఫ్ పంటలకు బీమా నమోదు గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు స్పష్టం చేసింది. జులై 31వ తేదీతో ముగియాల్సిన గడువుకు మరో 15 రోజులపాటు అవకాశం కల్పించినట్లు వెల్లడించింది. ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, వర్షాభావం వల్ల పంట నష్టాలకు బీమా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. రూ.1 ప్రీమియంతో అన్నదాతలకు పంటల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఏపీ సర్కార్ వివరించింది. ఇప్పటికి కూడా నమోదు చేసుకోని రైతులు వెంటనే బీమా నమోదు చేసుకోవాలని సూచించింది.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,